Issued on 31-3-'62

Volume IV

No. 4

24th March, 1961
(Friday)
3rd Chaitra 1883 S E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part I—Questions and Answers

CONTENTS

	Pages
Oral Answers to Questions ...	170-220

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad, A.P.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Part I — Questions and Answers

OFFICIAL REPORT

Thirty sixth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 24th March, 1961

The House met at Half Past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS

Arrangements for Census of 1961

935—

*755 (1717) Q —*Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli)* Will the hon Chief Minister be pleased to state

the arrangements so far made for the Census of 1961 and when the provisional and final census list will be published?

The Chief Minister (Sri D Sanjivayya) As Census of 1961 is a Union subject, it is the Central Government who prepare the programme of Census-taking and of publication of the results and who make arrangements for Census-count in each State through the Superintendent of Census Operations, appointed by them for the purpose

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, Provisional గా Census తయారయినట్లుంది Provisional list publish చేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్ వారికి ఏమీ సంబంధం లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య రికమెండ్ చేస్తారాండీ?

మిస్టర్ స్పీకర్ వారిని publish చేయమని రికమెండ్ చేస్తూంటారా ఈ గవర్నమెంటు! అట్లాగయితే they would not have any respect for this Government

Expenditure for Census Operations in the State

936—

*1225 Q —*Sri S Kasi Reddy* (*Podili*) Will hon. the Chief Minister be pleased to state

(a) when the Census Operations started in this State,

(b) whether the State Government incurs any expenditure for the said purpose, and

(c) what assistsnce the State gives for the operations?

Sri D Sanjivayya

(a) Census Operations such as house-numbering and training of Census Enumerators, Supervisors, and charge Superintendents have already been started The reference date of 1961 Census is the sun-rise of 1st March, 1961 and the actual Census enumeration will start from 10th February 1961 and end by 28th February 1961 with a revisional check up from 1st March to 5th March, 1961 In certain Agency areas and Special tracts, however, which are not easily accessible, the dates of enumeration have been advanced so that census may be taken there during various periods between 1st November, 1960 to 28th February 1961.

(b) No, Sir

(c) The State Government, and local bodies place the services of their personnel at the disposal of the Census Organisation for appointment as Census Officers, Charge Superintendents, Supervisors and Enumerators, etc., and departmental vehicles will be placed at the disposal of certain Census Officers, such as Tahsildars, during the period of enumeration. Honororia to Census personnel and propulsion charges on Govt. Vehicles will be met by the Central Government.

Sri Pillalamarri Venkateswarlu (Nandigama) What is the amount of honororia paid to Census Officers and staff?

శ్రీ డి సంజీవయ్య నాదగ్గర లేదండి

మిస్టర్ స్పీకర్ అది కేంద్రప్రభుత్వం ఇచ్చేది

శ్రీ యస్ కాసిరెడ్డి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంద్వారా ఇస్తుంది అందువల్ల దానిక ఎంత ఖర్చు అయినది ?

శ్రీ డి సంజీవయ్య ఎవరిద్వారా ఇచ్చినా మనదబ్బేమీ కాదు

శ్రీ ఎ ఎరుకునాయుడు (సాలూరు - జనరల్) అధ్యక్షా Agency area కు paid staff ను appoint చేశారా ?

మిస్టర్ స్పీకర్ అది మనకు సంబంధం లేదు

Superintendent of Police of Anticorruption Dept

937

*919 Q —*Sri Pillalamarri Venkateswerlu* Will the hon Chief Minister be pleased to state

(a) who is the present Superintendent of Police of Anticorruption Dept ,

(b) when he was appointed ,

(c) whether there were any charges framed against him for corruption in the erestwhile Madras State , and

(d) if so, the reasons for appointing such a person ?

Sri D Sanjivayya

(a) At the time of the admission of the question Shri M L Thomas was the Superintendent of Police of the X Branch, C I D , which has been abolished from 2-1-1961 F N

(b) 23rd January, 1959

(c) Charges were framed against him in 1950 in the Composite Madras State that either due to corrupt motives or due to negligence in the discharge of his duties he allowed 9 unauthorised lotteries to be conducted in Tiruchirapalli, while he was incharge of Tiruchirapalli Sub-Division

(d) He was appointed as Superintendent of Police, X-Branch as he was considered suitable for the post The Tribunal for Disciplinary Proceedings, which

conducted the enquiry into the charges referred to above held that no corruption had been established against Shri Thomas

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అధ్యక్షా, Negligence of duty establish అయినట్లేనా ? Charges లో corruption, negligence of duty అన్నారు Corruption charges establish కాలేదు, అందువల్ల ఆ charges ఉన్నప్పటికి ఇతనిని efficiency ఉన్నదని వేశామన్నారు Negligence of duty establish అయినదా ?

శ్రీ డి సంజీవయ్య ఆయన Honourable గా ఎక్విట్ అయినట్లు నాకు తెలుసు అదికూడా లేదనే అర్థం

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇంత అనుమానం ఉన్నవారికి మరల బాధ్యతగల స్థానంలో వేయడంలో ఉద్దేశం ఏమిటి ?

శ్రీ డి సంజీవయ్య ఒక్కొక్కసారి ఎవరో complaint చేస్తారు దానిని enquiry చేయాలి, charges frame చేయాలి, ఆఖరుకి Tribunal కి పంపాలి పాపం ఆ పిరియడ్ లో ప్రొమోషనులు వచ్చినా పోతుంటాయి అందువల్ల baseless allegations పెట్టి ఆఫీసర్లను బాధపెట్టవద్దని ఈ సభ ద్వారా అపీలు చేస్తున్నాను

మిస్టర్ స్పీకర్ ఏమాత్రం అనుమానం ఉన్నా వారిని వేయకుండా ఇంకొకరిని వేయకూడదా అని ప్రశ్న

శ్రీ డి సంజీవయ్య Tribunal ముందు పెట్టగా Tribunal ఏమీ లేదన్నపుడు, ఆయన నిర్దోషి అన్నపుడు

మిస్టర్ స్పీకర్ ఇపుడు సరే Member has right to ask

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఈ థామస్ గారిమీద మేము charges పెట్టలేదు Antipathy తో మేముపెట్టిన charges ఏమీలేవు ఇపుడుఎవరో

మిస్టర్ స్పీకర్ కాబట్టి ఏమంటారు ? Honourable గా ఎక్విట్ అయారంటున్నారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అట్లాంటి వారిని వేయకుండా చూడాలంటి Fundamental గా కేసు ఉన్నది కనుక Tribunal కు పంపడము జరిగింది అట్లాంటివారిని మళ్ళీ బాధ్యతగల స్థానంలో ఎందుకు పెట్టాలి ?

శ్రీ డి సంజీవయ్య ఇపుడు ఒక ఉద్యోగిమీద ఏదో పెట్టినంతమాత్రాన అతడు చెడ్డవాడనుకోవడం పొరపాటు విచారణ జరిగి అతడు నిర్దోషి అని

తేలిన తరువాత అతనికి బాధ్యతాయుతమైన కార్యక్రమం అప్పగించడానికి అవకాశం ఉన్నది, ఆరకంగా చేశారు

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం) అధ్యక్షా, తమరు కూడ అనుభవం గల లాయరు ఈ కోర్టులో కేసులు ఎలా పోతాయో తమకు తెలుసు వారు ఉన్నది లేదని, లేనిది ఉందని ఎట్లా వాదిస్తారో తమకు బాగా తెలుసు అందుచేత anticorruption కు ఇటువంటివారిని వేయడం public opinion కి బాగుండదని

శ్రీ డి సంజీవయ్య దానికి నేను ఏమి చెప్పేది ?

శ్రీ ఎన్ శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడు) ఎవరో అనామకులు పెట్టిన కాగితాలవల్ల వారి ప్రొమోషన్లు పోతున్నాయని మంత్రిగారు జాలిగా చెప్పారు ఇపుడు జరుగుతున్నది అదే ఆకాశరామన్న ఉత్తరాల ద్వారా ప్రొమోషన్స్ పోగొట్టడానికి ప్రభుత్వంవారు కారకు లవుతున్నారు అది సరిచేసుకోడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ డి సంజీవయ్య ఇది అంత సులభం కాదు సుదీర్ఘంగా ఆలోచించి merit of the Case, circumstances of each Case చాల ఉన్నాయి Administration అనేది మామూలు విషయం కాదు

మిస్టర్ స్పీకర్ ఒకపుడు ఆకాశరామన్న అర్జీకూడా reasonable గా ఉండవచ్చు

శ్రీ ఎన్ శ్రీనివాసరావు పెట్టవద్దని వారే చెప్పారు

శ్రీ డి సంజీవయ్య ఎవరూ ఏమీ అనలేదు

Ceiling on Urban Income

938—

*1090 Q —*Sri B. Sriramamurthi* [*Put by Sri M. Satyanarayana Raju* (*Chepurupalli - General*)] Will hon the Chief Minister be pleased to state

(a) whether the Government propose to recommend to the Centre for fixation of ceiling on urban income and also on the scales of pay of the highly paid gazetted officers, and

(b) if so, the details of the proposal,

Sri D. Sanjivayya.

(a) 'No'

(b) Does not arise

శ్రీ యమ్ సత్యనారాయణరాజు అధ్యక్షా 'No' అన్నారు Urban incomes కి సీలింగు ఎందుకు వెయ్యకూడదు

శ్రీ డి సంజీవయ్య కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చెస్తారు లేదన్నాను

శ్రీ యమ్ సత్యనారాయణరాజు ఇకముందయినా చేస్తారా ?

శ్రీ డి సంజీవయ్య రాష్ట్రప్రభుత్వానికి సంబంధంలేదు కాని చర్చలు జరిగాయి అఖిలభారత స్థాయిలోనూ రాష్ట్రస్థాయిలోనూ కూడా చర్చలు జరిగాయి భూసంస్కరణల విషయంలో అందరూకూడా "భూసంస్కరణలు పల్లెప్రాంతాలవారికేనా, పట్టణాలలో పెద్ద పెద్ద మేడలు కట్టుకుని వేల రూపాయలు కిరాయిలు పొందేవారి సంగతేమిటి ? Urban properties కి కూడా income సీలింగు ఉండకూడదా" అనడం అందరికీ తెలుసు దానికి ప్రత్యామ్నాయంగా ఏమయినా Expenditure Tax, Wealth Tax Death duty అన్నీ ఉన్నాయి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తా రనుకుంటాను

శ్రీ యల్ లక్ష్మణదాస్ (పాతపట్నం - జనరల్) అధ్యక్షా, యింతకు ముందు ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డిగారు తప్పకుండా ఈభూసంస్కరణల బిల్లు అయిన వెంటనే పట్టణాలలో ఉన్న ఆస్థులపైన, బ్యాంకులలో ఉన్న డబ్బు పైన ఒక పరిమితిని నిర్ణయించడానికి ప్రభుత్వం యోచిస్తుం దన్నారు అందు చేత ఈ విషయం పునరాలోచించి తగిన చర్యలు తీసుకుని శాసనం తెస్తారా ?

మిస్టర్ స్పీకర్ ఇక్కడ తీసుకురావడానికి వీలు ఉన్నదా ?

శ్రీ డి సంజీవయ్య మనకి అధికారము ఉందా లేదా ? ఇది central list, or state లిస్టా చూడాలి

శ్రీ బసవ మానయ్య (అందోల్) అధికారంగల కేంద్రానికి సూచిస్తారా?

మిస్టర్ స్పీకర్ లేదన్నారు

Minor Irrigation Tanks in Tiruvur Taluk

939—

*1581 Q —*Sri P Bapaiah (Tiruvur)* Will the hon Deputy Chief Minister be pleased to state

(a) the number of minor irrigation tanks in Tiruvur taluq, Krishna district,

(b) the number of them repaired during the year 1959-60, and

(c) the amount of exqenditure incurred thereon ?

The Deputv Chief Minister (Sri K V Ranga Reddv)

(a) 291

(b) 55 sources were completely repaired and 14 sources were partly repaired during 1959-60

(c) An amount of Rs 1,77,022 was spent in 1959 60 for the execution of repairs

(ఎ) 291, (బి) 1959-60 లో రెండు వనర్లు పూర్తిగా మరమ్మత్తు చేయబడ్డాయి 55 వనర్లు పూర్తిగా మరమ్మత్తు చేయబడ్డాయి 14 వనర్లు కొంత వరకు మరమ్మత్తుచేయబడ్డాయి (సి) మరమ్మత్తులు నిర్మాణంకోసం 1959-60లో 1,77,022 రూపాయలు వెచ్చింపబడింది

శ్రీ పి బాపయ్య అధ్యక్షా, బాగా వర్షాలు వచ్చినతరువాత ఆ చెర్వులు గండ్లు పడితే అపుడు మరమ్మత్తు చేస్తున్నారు రెండవసారి వర్షాలు కురిస్తేగాని ఆ చెరువు నిండకుండా ఉన్నది వెనుక చెరువులో వర్జీనియా పొగాకు వేయడం వల్ల చెరువులు మెరక తేలి నీరు నిలవడం లేదు ఆ మెరక తేలిన చెరువు లన్నిటికి మెరక తీసి రిపేర్లు చేస్తే బాగుంటుంది రైతులకుకూడ ఉపయోగంగా ఉంటుంది ఆ విధంగా చేస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి చెరువుల భూమిలో పొగాకు మొదలైనవి పెట్టరాదని ఉన్నది ఎక్కడైనా అక్రమంగా పెడితే వారిని తొలగించారేమో తెలియదు వర్షాకాలం ప్రారంభం అయినతరువాత రిపేరు చేస్తున్నా రన్నారు సంవత్సరం పొడుగునా రిపేర్లు చేస్తున్నారు

శ్రీ పి బాపయ్య అట్లా మెరకతేలిన చెరువులను ప్రథమంగా రిపేరు చేయాలని నా request

మిస్టర్ స్పీకర్ వర్షాలు పడి గండ్లు పడితే ఆ సంవత్సరము ఊరుకోమంటారా ?

శ్రీ పి బాపయ్య మెరకలు తీసి గట్టులు బాగుచేస్తే తరువాత వర్షాలు పడినా గండ్లు పడడానికి అవకాశం లేదు

శ్రీ కె వి రంగారెడ్డి మెరక పంటలు పెడతారు కనుక తొందరగా చేయాలంటారా ? అట్లాగైతే ఆ పంటనే పెట్టకుండా నిషేధించి వారిని తొలగిస్తుంది ప్రభుత్వం

Tanks Having an Ayacut of more Than 200 Acres in Tiruvur Taluk

940—

*1582 Q.—*Sri P Bapaiah* Will the hon Deputy Chief Minister be pleased to state

(a) the number of tanks having an ayacut of more than 200 acres in Tiruvur taluq, Krishna district,

(b) whether there are any objections to transfer those tanks to the P. W D , and

(c) if not, the reasons for not transfering the same so far?

Sri K V Ranga Reddy

(a) 28

(b) No, Sir. All the above tanks have already been transferred to the control of the P W D

(c) Does not arise

(ఎ) 28 (బి) లేదండి పై చెర్వులన్నీ P W D కంట్రోల్‌కు మార్చ బడ్డాయి (సి) ఉదయించదు

శ్రీ పి బాపనయ్య ఈ జమీందారీ గ్రామాల్లో మొదట చెరువు ప్రారంభించ బడ్డపుడు కొద్ది ఆయకట్టు ఉంటుంది అది రిజిస్టర్డు ఆయకట్టు అంటారు ఆ రిజిస్టర్డు ఆయకట్టు 200 ఎకరాలకు తక్కువ ఉంటే అన్నీ మైనర్ ఇరిగేషన్ క్రిందనే ఉంటాయి తరువాత ఆ చెరువు బాగా పెద్దదై ఆయకట్ట బాగా పెరిగి 200 ఎకరాలు దాటనప్పటికీ రిజిస్టర్డు ఆయకట్ట 200 కు తక్కువగా ఉన్నది కాబట్టి అది మైనర్ ఇరిగేషన్ చెరువు క్రిందనే ఉంచుతున్నారు కాబట్టి ఇపుడు 200 ఎకరాలకుపై ఆయకట్టు ఉన్న చెరువులన్నీ P W D కి Hand over చేస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి కొన్ని కండిషన్స్ ప్రకారం P W D కి మారుస్తారు మిగతావి జిల్లా పరిషత్తులకు, పంచాయితీ సమితులకు మారుస్తారు ఆ వివరాలు ఒక ప్రశ్నకు జవాబిస్తూ మనవి చేశాను కనుక ఇపుడు ఆ సమస్య లేదు

శ్రీ లక్ష్మీనరసింహందొర (చెక్కలి) ఈ minor irrigation సమితు లకు అప్పచెబుతున్నారు కనుక ఆ minor irrigation tanks కి lists తయారు చేయిస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి చెరువు బాగున్నా list ఉంటుంది పాడయినా list ఉంటుంది ఏ పరిస్థితిలో ఉన్నా list ప్రభుత్వం దగ్గర ఉంటుంది

Repairs to tanks and kuntas in Medak District

941—

*866 (1144-k) Q —*Sri Basawa Maniah and Sri P V Rajeswara Rao (Siddipet)* Will the hon Minister for Public Works be pleased to state

(a) the number of applications received for repairing of tanks and kuntas in Medak District, Talukwise in 1960,

(b) the number of tanks and kuntas repaired and constructed in 1959-60 (taluk-wise),

(c) is it a fact that the ryots of Ablapur and Ramsanpalli villages of Medak District submitted applications to the Minister for Public Works on 25-6-1960,

(d) if so, the action taken,

(e) the number of tanks handed over to the Revenue Department after repairs, taluk-wise, and

(f) the number of tanks yet to be repaired?

The Minister for Public Works (Sri A. Satyanarayana Raju)

(a) (b) (e) and (f) A statement showing the details is placed on the Table of the House

(c) No such application is on record

(d) Does not arise

(ఎ) (బి) (ఇ) (ఎఫ్) వివరాలు తెలుపు జాబితా సభవారి మేజాపై ఉంచబడ్డది

(సి) అటువంటి అర్జీ ఏదీ చేరలేదు

(డి) ఉత్పన్నం కాదు

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

S No	Name of Taluk Medak Dist	No of applns received for the repairs of tanks Taluk-wise	No of tanks handed over to Revenue Dept Taluk wise	No of tanks repaired in '59-60 Taluk-wise	No of tanks yet to be repaired Taluk wise
1	2	3	4	5	6
1	Medak Taluk	76	139	61	343
2.	Andole Taluk	80	167	34	369
3	Sangareddy Taluk	10	62	24	250
4.	Siddipet Taluk	58	104	29	437
5.	Gajwel Taluk	54	72	34	269
6	Narsapur Taluk	55	102	33	435
7	Narayankhed Taluk	29	13	19	77
8	Zahirabad Taluk	9	3	4	43
		371 (a)	662 (e)	238 (b)	2,223 (f)

శ్రీ బసవమానయ్య అధ్యక్షా! జాబితాలో ఉన్న Serial Number 2 కు అంథోల్ తాలూకాకు సంబంధించి 80 పిటిషన్స్ వస్తే 34 బాగు చేశారు మొత్తం జిల్లాలో 2,128 చెరువులు, కుంటలు బాగుచేసేవి ఉన్నాయని తేలింది ఇంకా రిపోర్టులు రాకపోవడానికి కారణాలు ఏమిటి? ఇరిగేషన్ సోర్సెస్ బాగుండక పోతే అధికోత్పత్తి ఎట్లు అవుతుంది?

శ్రీ ఎ సత్యనారాయణరాజు దేశంలో బాగుచేయకుండా ఉన్న చెరువుల సంఖ్య చాల హెచ్చు అని, బాగు చేసినవి తక్కువని ప్రభుత్వానికి తెలుసు Repairs చేస్తున్నారు అట్లా చేస్తుంటే ఎప్పటికయినా పూర్తి అవుతాయి

Bridge over the Chinapaleru river near Chandupatla village

942—

*1057 Q.—*Sri B Dharmabhiksham* [*Put by Sri C. Venkata Reddy* (*Miryalguda*)] Will the hon. Minister for Public Works be pleased to state

(a) the length and breadth of the bridge proposed to be constructed over the Chinapaleru river near Chandupatla village on Vazirabad-Nakirekallu road in Nalgonda district, and

(b) the estimated expenditure for the same?

Sri A Satyanarayana Raju

(a) The total length of the proposed bridge is 450 feet and the breadth is 24 feet

(b) The estimated expenditure is Rs 4,70,000

(ఎ) ప్రతిపాదించడము జరిగింది వంతెన మొత్తము పొడుగు 450 అడుగులు వెడల్పు 24 అడుగులు

(బి) ఇందుకు అయ్యే ఖర్చుకు అంచనా రు 4 లక్షల 70 వేల రూపాయలు

శ్రీ బి ధర్మబిక్షం (నక్రకాల్) ఎస్టిమేట్లు శాంక్షను అయి నాలుగు సంవత్సరములు అయినది ఇంతవరకు కూడ ఒప్పుదల కాలేదు ఇంకా ఎంత కాలము పట్టుతుందో చెబుతారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు రు 4 లక్షల 88 వేల రూపాయలకు అంచనా వేశారు ఇంకా 7 లక్షలు అవుతాయని పునః పరిశీలనవల్ల తెలిసింది అందువల్ల దీనిని మరల పునరామోదము కోసము కేంద్ర ప్రభుత్వానికి పంపించడము జరిగింది అది రాగానే పూర్తి చేయిస్తాము

Vacancies of Accountants in Highways Dept

943—

*1475 Q —*Sri P Rajagopalanaidu* (*Tavanampalle*) Will the hon Minister for Public Works be pleased to state

(a) whether there were vacancies for Accountants in Highways Department during August, 1959 ,

(b) Whether candidates were selected for the vacancies ,

(c) whether orders were sent to them to join duty,

(d) whether the condidates joined the duty, and

(e) if not, the reasons therefor ?

Sri A Satyanarayana Raju

(a) Yes, Sir

(b) Yes, Sir Against the 18 vacancies, 15 direct recruits were selected by the Andhra Pradesh Public Service Commission

(c) Yes, Sir Originally the Government proposed to have a single training course for all the 18 candi-

dates, but as the required number of candidates were not forthcoming, the Government ordered that the Chief Engineer (Highways) should muster as many of the departmental candidates and direct recruits that might be readily available and begin the training classes forthwith In October, 1960, based on the above orders of the Government the Chief Engineer (Highways) issued appointment orders to all the 15 candidates allotted by the Andhra Pradesh Public Service Commission

(d) Only 3 candidates joined duty and 2 candidates required some time to join duty

(e) The failure of the remaining candidates to join duty is said to be due to the unattractive scale of pay and conditions of the service attached to the post, despite the high qualifications prescribed The matter is being examined by the Government

శ్రీ పి రాజగోపాలనాయుడు అధ్యక్షా ! కొందరు చేరుతామన్నప్పటికినీ, చేర్చుకోకుండా ఉన్నారని తెలుస్తున్నది అది నిజమేనా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు చేరుతామన్నా చేర్చుకోక పోవడమనే సమస్య లేదు ఇంకా చేరాలనే ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది

Repairs to Kattukalva at Peddapur

944—

*1489 Q —*Sri Baswa Maniah* Will the hon Minister of Public Works be pleased to state

is it a fact that a telegram was received by the Minister for Public Works on 17-10-1960 for repairing of Kattukalva at Peddapur, Medak District.

Sri A. Satyanarayana Raju Yes, Sir

అవును

శ్రీ బసవమానయ్య అధ్యక్షా ! ఈ కాలవను బాగు చేస్తే దాదాపు అయిదారు వందల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది సర్వే చేయడముకూడ జరిగింది శాంక్షను కావలసి ఉన్నది ఈ విషయమును గురించి ప్రభుత్వము ఏమి చేయదలచుకున్నది ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు Report కొరకు ఎదురు చూస్తున్నాము

Repairs to Gangireddy Cheruvu

945—

*1502 Q —*Sri Baswa Maniah* Will the hon Minister for Public Works be pleased to state

(a) whether it is a fact that a petition was submitted by the Ryots of Kandipalli to the Minister for Public Works on 22-7-1960 for repairing of Gangireddy Cheruvu

(b) if so, the action taken by the department?

Sri A Satyanarayana Raju

(a) Yes, Sir

(b) It has been sent to the Chief Engineer (Irrigation) for necessary action

(ఎ) అవును

(బి) ఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీరుగారి చర్యకోసము పంపడము జరిగినది

శ్రీ బసవమానయ్య అధ్యక్షా, పిటిషను వచ్చినతరువాత ఒక సంవత్సరము వరకు సర్వేలో ఉండిపోతుంది తరువాత శాంక్షను చేయడము మరొక సంవత్సరము పట్టుతుంది ఈ విధముగా ఇది చాలాకాలము జరిగేటట్లుగా ఉన్నది దీనినిగురించి రెండుమూడు ప్రశ్నలు వేశాము ఇది చాలా వెనుకబడిన ప్రదేశము అందువల్ల త్వరలో చెయిస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు వెనుకబడినదైనా, ముందుపడినదైనా అలాంటివి పరిశీలించక తప్పదు అవి అన్నీ జరిగినతరువాతనే పని ప్రారంభించ బడుతుంది ఇది వెనుకబడిన ప్రదేశము అయినప్పటికీనీ పరిశీలన, పరిశోధన చేయకుండా పని ప్రారంభించడము జరగదు

Pay Scales to the Teaching Staff in the Universities and Affiliated Colleges

946—

*501 (1457) Q —*Sri G. Yellamanda Reddy (Kanigiri) and Sri S Kasi Reddy* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether the Government propose to implement the pay scales recommended by the University Grants Commission to the teaching staff in the Universities and affiliated colleges,

(b) if so, when, and

(c) if not, why?

The Minister for Education and Transport (Sri S B P Pattabhi Rama Rao)

(a), (b) & (c) The Universities and certain affiliated colleges in the State have already implemented the pay scales recommended by the University Grants Commission The question of Government sharing the additional cost on account of the implementation of the University Grants Commission scales by affiliated colleges is under consideration

Sri Pillalamarri Venkateswarlu What about Government Colleges?

Sri S. B. P Pattabhi Rama Rao They are all under consideration

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మంత్రిగారి జవాబు విన్నాను అయితే గవర్నమెంటు కాలేజీలు చేసినవా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు ఏయే చేసినవి చెప్పాను ఏ ఏ Colleges అయితే Univeristy Grants Commission యొక్క సిఫార్సులు ఆమోదించినవో, అవి చెప్పాను చెప్పనివి అన్నీ చేయలేదనే అర్థము

మిస్టర్ స్పీకర్ గవర్నమెంటుకాని affiliated వి కాని ఇంకా ఎన్ని ఆలోచనలో ఉన్నవి అని అడుగుతున్నారు

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు అధ్యక్షా మొన్న Education బడ్జెటు గురించి చర్చలు జరిగినప్పుడు సమాధానము చెప్పాను ఏమని అంటే Government Colleges, affiliated or aided Colleges కు ఇవ్వవలసిన grants విషయములో Univeristy Grants Commission వారికి వ్రాసియున్నాము గతవారము నేను ఢిల్లీకి వెళ్ళినప్పుడు కేంద్రములో మంత్రిగా ఉన్న శ్రీమాలీగారితో మాట్లాడాను ఈ విషయములో కొంత ఉదారముగ ఉండమని కోరాను ఏ state లో కూడ Government Colleges కు grants ఇవ్వలేదు ఇవ్వమని మాత్రము మనము అడిగాము వారుకూడ ఉదారముగానే ఉన్నారు మొన్న 20 వ తేదీన Univeristy Grants Commission meeting జరిగింది దానివిషయములో decision ఇంకా తీసుకోలేదు మేము చేయగలిగిన ఒత్తిడి అంతా చేస్తూనే ఉన్నాము ఎంత వీలు అయితే అంత తెచ్చుకోవాలన్న అభిప్రాయములోనే మేముకూడా ఉన్నాము.

Scientific Encyclopaedia

947—

*1179 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether any proposal is under consideration of Government to bring out a Scientific Encyclopaedia (Sastriya Vignana Sarwaswam), and

(b) if so, when ?

Sri S B P Pattabhi Rama Rao

(a) No, Sir

(b) Does not arise

శ్రీ ఎస్ కాశిరెడ్డి ఈ Encyclopaedia ను ప్రచురించడములో ఉన్న ఇబ్బంది ఏమిటి ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు ధనాభావము తప్ప మరేమీలేదు

మిస్టర్ స్పీకర్ ఇలాంటివాటికి ధనాభావము అంటారా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు ఎందుకంటే, తెలుగు భాషాసమితి వారు కొంతవరకు తయారు చేస్తున్నారు Azadia Urdu సంఘమువారు ఉర్దూలో తయారు చేయటానికి చూస్తున్నారు ఇక Universities ను అడిగితే, Andhra University వారు మాత్రము ఒప్పుకున్నారు ఇది తయారు చేయటానికి డబ్బుతో కూడుకున్న విషయము గనుక, డబ్బువస్తే, మూడవ పంచవర్ష ప్రణాళిక period లో అయినా చేయటానికి తప్పకుండా ప్రయత్నించవచ్చు కాని ఇపుడు ఉన్న proposals ప్రకారము అయితే డబ్బులేదనే చెప్పాలి

శ్రీ ఎస్ కాశిరెడ్డి దీనికి ఎంత ఖర్చు అవుతుంది ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు ఆ సంగతి నేను చెప్పలేను Various Science Subjects ఉన్నవి అది ఏ class వరకు చేయాలి, ఎంత వరకు చేయాలి అనేది examine చేయాలిగాని ఊరకనే ఊహించి చెప్పే విషయము మాత్రము కాదు

Supply of Bullocks to the High School, Zahirabad.

948—

*1406 Q —*Sri M. Baga Reddy (Zahirabad)* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether it is a fact that a pair of bullocks has been supplied to the High School Zahirabad (in Medak District) six years ago,

(b) whether it is also a fact that no provision for maintenance of the bullocks has been provided since six years in the budget and,

(c) whether it is also a fact that the bullocks were handed over to a teacher as there was no provision for maintenance and the bullocks now are about to die?

Sri S B P Pattabhi Rama Rao

(a) and (b) The answer is in the affirmative The bullocks were supplied in 1956 by the former Hyderabad Government It was expected that the co-operation and support of the local community would be available for the maintenance of the bullocks

(e) The bullocks were handed over to a teacher who is looking after them The bullocks are reported to be quite healthy

శ్రీ ఎమ్ బాగారెడ్డి ఇందులో ఒకటి నాలుగు అయిదు రోజులలో చచ్చి పోయినదన్న మాట ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు జరిగిన నాలుగైదు రోజులలోనే ప్రభుత్వముదాకా information రావటానికి అంతత్వరలో move కాదు జవాబు చదివినతరువాత నాకు కూడ కొంత ఆశ్చర్యము కలిగింది I must admit that there is some thing wrong there I will get it completley enquired into

శ్రీ ఎమ్ బాగారెడ్డి 1956 నుంచి ఒకరోజున అయినా వీటినుంచి పని ఏమాత్రమైనా తీసుకున్నారా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు చెప్పానుగదా ఈ ప్రశ్నకు జవాబు చెబుతుండగానే ఇందులో ఏదో కొంత తేడా ఉన్నట్లు నాకు అనుమానము కలిగింది అందుకనే విచారిస్తున్నానని అంటున్నాను

Land Cess due to Panchayats in Palnad Taluk

949—

*1294 Q.—*Sri M. Nagireddy* [*Put by Sri V Visweswara Rao*] Will the hon Minister for Planning and Information be pleased to state

(a) whether it is a fact that the land cess due to the Panchayats of Madinapadu, Pedagarlapadu, Mutyalapadu, Chinayapalem, Peda Agraharam and Peda-

kondagundla of Palnad Taluq, Guntur District are not being paid to the concerned Panchayats since 1956,

(b) if so, the reasons therefor, and

(c) the action taken by the Government for the immediate payment ?

The Minister for Planning and Information (Sri P Ranga Reddy)

(a) Yes, Sir

(b) As different panchayats are constituted on different dates and as the officers of the Revenue Department are not aware of these constitutions the payment of land cess to local bodies is being delayed The Director of local Administration has since been instructed to issue suitable instructions to the District Panchayat Officers to intimate promptly to the Collector and the Tahasildars the dates of the constitution of any panchayat in the district for the purpose of allocation of land cess

(c) The panchayats of Madinapadu, Pedagarlapadu, Mutyalampadu, Chinayapalem and Pedakodamgundla have since been sanctioned advances of land cess for the first half year of F. 1370, after ascertaining the dates of constitution of these Panchayats from the District Panchayat Officer, Guntur and action is being taken for the sanction of land cess for the second half year of F 1370 The arrear amounts due to the Panchayats will also be sanctiond while issuing orders of final adjustment of cessess to the Panchayats

శ్రీ వి విశ్వేశ్వరరావు అధ్యక్షా ! పంచాయితీలకు Cess Pay చేసేటప్పుడు Surcharge Stamp duty పైన ఇచ్చేటప్పుడు చాలా ఆలస్యము జరుగుతున్నది ఈ పంచాయితీల విషయములోనే కాదు ఇతర పంచాయితీల విషయములో కూడా ఆలస్యము జరుగుతూనే ఉన్నది కాబట్టి అన్ని పంచాయితీలకు వర్తించేటట్లుగా ఏదైనా General Order పంపిస్తారా ?

శ్రీ పి రంగారెడ్డి ఇది నిజమైన విషయమే. నా దృష్టికి కూడ ఇదివరకే వచ్చింది ప్రత్యేకంగా Sub-registar Office నుంచి Registration Cess ఇచ్చేటప్పుడు కూడ ఆలస్యము జరుగుతున్నది దానికి వేరే staff కావాలని అడిగారు staff ను కూడ శాంక్షను చేశాము ఇకముందు అలాంటి జరగదనుకుంటాను Land Cess విషయములో ఏదైనా time fix చేసి,

అంటే మూడు మాసములలోను, నాలుగు మాసములలోనో, అంతకంటే ఎక్కువ ఆలస్యమూ చేయకుండా Land cess payments, బకాయలతో సహా Pay చేసే ఏర్పాటును instructions ఇవ్వాలని చెబుతాము

Urban Bank at Podili

950—

*1194 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Endowments and Co-operation be pleased to state

(a) whether any proposal is under consideration of the Government to start an Urban Bank at Podili, Nellore District in order to provide credit and mortgage facilities to the public, and

(b) if, so, when?

[*The Minister for Home deputised the Minister for Endowments and Co-operation and answered the questions*]

The Minister for Home (Sri M. Narasinga Rao)

(a) The answer is in the negative

(b) Does not arise

శ్రీ ఎస్ కాశిరెడ్డి అధ్యక్షా ! ఈ ప్రశ్నకు జవాబు latest information ఇచ్చినట్లు లేదు ఇప్పుడు కొన్ని ప్రయత్నాలు జరిగినవి కొంత డబ్బు కట్టారు ఈ సంగతి ఏమీ చెప్పకుండా ఎప్పటిదో పాతకాలపు సమాచారము చెబితే ఎట్లా ? డబ్బు కట్టారు గనుక, త్వరలో function చేయించటానికి చూస్తారా?

శ్రీ ఎమ్ నరశింగరావు ఈ ప్రశ్న జనవరి 28 తేదీది దాని తరువాత information నా వద్దకు రాలేదు నేటివరకు Deputy Registrar of Co-operetive Societies వద్దకు దరఖాస్తే రాలేదు వస్తే తప్పకుండా చూస్తానని కావలినుంచి వారు వ్రాశారు

Conversion of Tacas into Taluk Marketing Societies

951—

*1307 Q.—*Sri V. Visweswara Rao* Will the hon Minister for Endowments and Co-operation be pleased to state

(a) whether the Government have taken a decision to convert all Taluq Agricultural Co operative Associations (TACA) into Taluk Marketing Societies,

(b) if so, the number of them converted so far,

(c) whether they will have elections or nomination after conversion, and

(d) how many are nominated and how many are allowed to elect its management, respectively?

Sri M Narasinga Rao

(a) Yes, Sir

(b) 53

(c) The Societies have both the systems of elections and nominations as their bye-laws provide

(d) Out of the 53 Taluq Agricultural Co-operative Associations, 40 Associations have the system of nomination of the President by the Registrar, the other members of the Board being elected by the General Body The other 13 Associations have the system of nomination of the entire Board by the Registrar The nominations in either case are restricted to a period of three years

శ్రీ వి విశ్వేశ్వరరావు నలభై యింటికి ఎన్నికలు పదమూడింటికి నామినేషన్సు అసలు సాధారణముగా వీటికి ఒకేమాదిరి model bye-laws ఉండాలి, ఉంటాయి అన్నిటికి ఒకేవిధముగ elections, ఆ model bye law ప్రకారం జరుపుకోమని ఎందుకు instructions ఇవ్వలేదు?

శ్రీ ఎమ్ నరసింగరావు ఇచ్చాము ఫలానా విధముగ జరగాలని instructions ఇవ్వబడినవి

శ్రీ వి విశ్వేశ్వరరావు ఇంతవరకు ఏ Bye-laws ప్రకారం పెట్టారు?

శ్రీ ఎమ్ నరసింగరావు ఇదివరకు ఉన్నవి Non-Agricultural Co-operative Societies కు existing bye-laws ప్రకారము జరుగుతున్నవి ఇక పోనుపోను అన్నింటికీ ఒకేవిధముగ జరుగాలని కోరుతున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు Tacas ను Marketing Society గా మార్చేటప్పుడు Tacas కు ఉన్న bye-laws లో కొద్ది మార్పులు చేశారు అలాంటప్పుడు 400 నలభై యింటికి ఒకవిధమైనవి పదమూడింటికి మరొకవిధమైనవి బైలాసు ఏవిధముగ వచ్చినవి?

శ్రీ ఎమ్ నరసింగరావు నా వద్ద ఉన్నంత వరకు information చెప్పాను

The latest policy regarding nomination to co-operative institutions is contained in G O. Ms No 2562, Agriculture, dated 21 11-1960 The Regional Committee has opposed the principle of nomination of the board management of co-operative institution in Telangana The Registrar of Co operative Societies has also expressed some difficulty in implementing orders issued in the above G O and has promised to suggest modifications after examination His proposals are awaited

Large size Society at Kodur

952—

*1616 Q —*Sri M Rajeswara Rao* [*Put by Sri V Visweswar Rao*] Will the hon Minister for Endowments and Co-operation be pleased to state

(a) whether it is a fact that the Secretary of the Large Size Society Kodur, Divi Taluk, Krishna District misapproriated funds of the society and absconded ,

(b) whether any enquiry has been conducted into the affair and if so, the result of the same

(c) whether, instead of intiating appropriate proceedings against the Secretary, the Deputy Registrar, Masulipatnam, removed only some Directors without due enquiry and notice and instead nominated persons of one group , and

(d) if so, the reasons therefor ?

Sri M. Narasinga Rao

(a) The answer is in the affirmativ.

(b) An enquiry was conducted into the affairs of the Society, which revealed that an amount of Rs 8,912-41 nP. had to be accounted for by the Ex-Secretary. The Registrar is taking steps to launch Criminal Prosecution against the Ex-Secretary as well as the Office bearers of the society.

(c) & (d) The mismanagement and misappropriation resulted from want of adequate supervision and control on the part of the office bearers Seven of them were therefore removed by the Registrar under bye-law No 20 A of the bye-laws of Society and other suitable persons, from among the members, were nominated in their places. Under this bye-law, the Registrar can

terminate the membership of any nominated Director, without issuing a show cause notice

శ్రీ వి. విశ్వేశ్వరరావు అధ్యక్షా ఈ ప్రశ్నకు ఇచ్చిన జవాబు చాల విచిత్రముగ ఉన్నది మొదటిదానికి 'yes అని అంటే secretary డబ్బును అపహరించినమాట నిజమేనని దానికి అర్థము Secretary ప్రభుత్వమువారు నియమించిన వ్యక్తి అలాంటి ఆయన డబ్బును అపహరించారు అని ప్రభుత్వానికి తెలియజేసినవారిని కూడ తీసివేసినట్లుగా మంత్రిగారు చెప్పారు అలాంటి వారుకూడ misappropriate చేశారని ఏ విధముగ భావిస్తున్నారో మంత్రిగారు చెప్పాలని అంటున్నారు

మిస్టర్ స్పీకర్ అపహరించిన ఆయన ఎట్లాగు పారిపోయాడు ఆయనతోపాటు ఇంకా సంబంధము ఉన్నవారినికూడ తీసివేశామని చెబుతున్నారు

శ్రీ వి విశ్వేశ్వరరావు ఆయన డబ్బు అపహరించి పారిపోయినాడు అని ప్రభుత్వందృష్టికి తెచ్చినప్పుడు ఆయనమీద నిఘా పెట్టాలిగాని, ప్రభుత్వం దృష్టికి తెచ్చినవారినికూడ తొలగించామని నోటీసు ఇచ్చారు

(Interruption)

మిస్టర్ స్పీకర్ Information ఇచ్చినవారినికూడ ఎందుకు తీసివేశారని, మరొక వర్గానికి చెందినవారిని వేశారని ఆరోపణ చేస్తున్నారు

శ్రీ ఎమ్ నరసింగరావు అనుమానించబడినవారిని తీసివేశారు, మరల మెంబర్లలోనుంచి కొంతమందిని nominate చేశారు కాని ఇంకొక వర్గము వారిని తీసుకునివచ్చి పెట్టలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు Misappropriate చేసింది వీరు కాదు అది చేసింది సెక్రటరీ ఆయన దినమునకు కొంత చొప్పున చాలకాలము నుంచి చేస్తూంటే, ఫలానావారు ఈ విధముగ చేస్తున్నారని ప్రభుత్వము నోటీసుకు తెచ్చారు అయితే ఆ విధంగా ప్రభుత్వము దృష్టికి తెచ్చినందుకు వారిని తీసివేశారా ? అసలు ఈ misappropriation ఎంతకాలంనుంచి జరుగుతున్నదో తెలుసుకున్నారా ?

శ్రీ ఎమ్ నరసింగరావు చాలరోజులనుంచి జరుగుతున్నట్లుగా తెలిసింది అసలు ఉన్న డైరక్టర్లు, ప్రెసిడెంటు ఎప్పటినుంచి ఉన్నారో చెప్పలేను కాని ఈ విధముగ జరుగుతూంటే, President గాని, Treasurer గాని ఎవ్వరుకూడ ఒక్కసారి అయినా cash ను check చేసినపాపాన పోలేదు ఒక్కసారికూడ వీరు cash book లో సంతకంకూడ చేయలేదు Secretary sign చేయడము కూడ ఎన్నడో వదులుకున్నారు ఇలాంటి పరిస్థితులలో ఈ లోపము జరిగింది

Misappropriate చేసినవారిమీద Criminal proceedings జరుపుతున్నారు డైరెక్టరు వారియొక్క విధులు సక్రమంగా discharge చేయనందున వారిని తీసివేసి వేరేవారిని పెట్టారు

Establishment of District Munsiff Court at Avanigadda

953—

*1615 Q —*Sri M Rajeswara Rao* (*Put by Sri V Visveswara Rao*) Will the hon Minister for Finance and Law be pleased to state

(a) whether the establishment of the District Munsiff Court at Avanigadda, Divi Taluk, Krishna District was in pursuance of any specific recommendation of the High Court?

(b) if so, whether a copy of the recommendation would be placed on the Table of the House,

(c) whether it is a fact that the District Judge, Masulipatam had not recommended the Court, and

(d) whether five local Legislators, the Bar Association, Masulipatam, the vast majority of the Panchayat Presidents of Divi Taluk also opposed the Court on the ground of inconvenience and expensive to majority of the litigant public?

The Minister for Finance and Law (Sri K Brahmananda Reddy)

(a) Yes, Sir

(b) and (c) It is not in the public interest to disclose the information

(d) Yes, Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, High Court ఒప్పుకుంటే పెట్టారా, ఒప్పుకోకపోతేకూడ పెట్టారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రశ్నలో (ఎ) భాగానికి "yes" అని చెప్పాను గదా It is not in the public interest to disclose what the District Judge has recommended అని చెప్పాను

మిస్టర్ స్పీకర్ Correspondence లో ఉన్న విషయములన్నీ disclose చేయనవసరము లేదు Finally, High Court is the authority There is an end of the matter. It is not in the public interest to disclose the information.

Vaccinators in the Rinderpest Department

954—

* 1348 Q —*Sri S Narayanappa* (*Gooty General*) Will the non Chief Minister be pleased to state

(a) the number of vaccinators working in the Rinderpest Department at present,

(b) whether they are working on temporary or permanent basis, and

(c) if on temporary basis, whether the Government propose to take steps to continue them even after Rinderpest scheme work is over ?

Sri D Sanjivayya

(a) 136 vaccinators were working in the Rinderpest Eradication Scheme

(b) All were temporary

(c) The Director of Animal Husbandry has been asked to absorb such of those vaccinators who have been retrenched on account of the termination of Rinderpest Eradication Scheme, as and when vacancies arise in the Department

శ్రీ బి శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం - జనరల్) అధ్యక్షా, Retrench చేసినవారు ఎంతమంది ఉంటారు ?

శ్రీ డి సంజీవయ్య ఇప్పుడు 156 మంది పనిచేస్తున్నారు ఈ స్కీము పని అయిపోతున్నకొద్దీ ప్రతిజిల్లాలోను తీసివేసి ఉంటారు. ఈ విధముగ 20 జిల్లాలలోను జరిగింది ఇంకా ఏదో check up work అనేది ఉంటే మూడు జిల్లాలలోమాత్రము ఉంచారు చిట్టచివరికి అందరు పోయేవారే మరల vacancies వచ్చినప్పుడు ఈ విధముగా retrench చేసినవారిని తిరిగి absorb చేసుకొంటారు అది క్రమేణా జరుగుతుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, ఇదివరకు ఈ స్కీముకు సంబంధించిన మంత్రిగారి ఎదుట ఈ విషయము వస్తే, ఎవ్వరినీకూడ retrench చేయకుండా చూస్తామని అన్నారు వారి service break కాకుండా కూడా చూస్తామని అన్నారు

శ్రీ డి సంజీవయ్య అది కష్టం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, అవతల అయినా వారికి అవకాశము ఉంటుందా ?

(No answer)

శ్రీ యస్ నారాయణప్ప అధ్యక్షా, Director of Animal Husbandry గారికి ఎంతమందిని absorb చేస్తారో ఇంకా ఎంతమంది ఉన్నారో, ఆ వివరాలు ఏమైనా ప్రభుత్వమునుంచి information వెళ్ళుతుందా ?

శ్రీ డి సంజీవయ్య ఆ సమాచారము నావద్ద లేదు

Admission into Medical Colleges in the State

955—

*1061 Q —*Sri B Shankaraiah* Will the hon. Minister for Health and Medical be pleased to state

(a) whether a uniform procedure is being adopted for selecting students for admission into Medical Colleges affiliated to Andhra and Venkateswara Universities and those affiliated to the Osmania University, and

(b) if not, the difference between the two systems?

The Minister for Health and Medical (*Sri P V G Raju*)

(a) The answer is in the negative

(b) (i) The selection of students in the Telangana area is made on the basis of the marks in the qualifying examination in Science subjects and is entirely on merit basis In Andhra area the selection of candidates is based on the marks obtained by the candidates in the qualifying examination plus the interview marks that may be awarded by the selection committee for extra curricular activities

(ii) There is separate reservation for sportsmen in Telengana area while there is no such reservation in Andhra area.

(iii) The reservation for women candidates in Teleagana area is 30% while in Andhra area it is 20%.

(iv) Candidates in Telangana area who have obtained not less than 50% of marks in the case of men and 45% in the case of Women in optional subjects are eligible to apply for selection In Andhra area only

candidates who have obtained not less than 45% of total marks in all the subjects in the qualifying examination are only eligible to apply for selection

Pre-professional Medical Courses

956—

* 1106 Q —*Sri V Visweswara Rao* Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether the Government appointed a selection committee for admitting students in Pre-professional Medical Courses,

(b) if so, who are the members,

(c) whether it is a fact that there are selection committees for Andhra Region while there are no such committees for Telangana,

(d) if so, the reasons for it, and

(e) the reasons for having different methods of admission?

Sri P V G Raju

(a) The answer is in the affirmative

(b) TELENGANA AREA

1 Dr M Y Ansari, Principal, Gandhi Medical College

2 Dr I. Chalapathi Naidu, Principal, Osmania Medical College

3. Dr T. Laxminarayana, Principal, Regional Medical College, Warangal

ANDHRA AREA

1 Sri Govindarajulu Naidu, Vice-Chancellor, Sri Venkateswara University, Chairman

2 Dr D Jagannadha Reddy, Principal, Medical College, Guntur, Member & Secretary.

3 Dr P. Narasimha Rao, Principal, Andhra Medical College, Visakhapatnam, Member

4 Sri K Vijayabhaskar Reddy, M L A., Member

5 Sri P Kotaiah, M L A, Member

(c) The answer is in the affirmative

(d) & (e) The Andhra Pradesh Regional Commmittee has recommended that there should be no interviews in Telengana area for awarding marks for extra curricular activities and as such no selection committee has been formed The Principals of the Colleges concerned have therefore been empowered to make the selections In Andhra area, a selection committee has been constituted to award marks for extra curricular activities over and above the marks obtained by the candidates in the qualifying examination

శ్రీ వి విశ్వేశ్వరరావు అధ్యక్షా తెలంగాణాకు ప్రత్యేకించి merit ప్రకారం ఇవ్వాలని ఆలోచించుకునే అక్కడ Selection Committee లేకుండా చేశామని మంత్రిగారు చెప్పారు ఇదేపద్ధతిని ఆంధ్రలోకూడ వర్తింప చేయడానికి ప్రయత్నిస్తారా ?

Sri P V G Raju I personally favour a single system of selections for the whole State, Sir I do not like the Telangana region selecting in one manner and the Andhra region selecting in another manner I placed my views before my colleagues and also before this House previously

శ్రీ బి శంకరయ్య అధ్యక్షా, ఇపుడు ఉండే తెలంగాణా పద్ధతే ఆంధ్రకు వర్తింపచేస్తే బాగుంటుందేమో ప్రభుత్వంవారు ఆలోచిస్తారా ?

Sri P V G. Raju I have already said that I favour a single system and as a matter of fact my personal view in the matter of course, it is not a conclusive view, because it has to be accepted by the Government, the matter pending before the Government is that a Selection Committee should contain only technical opinion and not non-technical opinion

Sri V Visweswara Rao Will it be implemented in the next year?

Sri P V G. Raju I have said that it is before the Government. I even spoke the other day in the general debate. That is upto the Government to do so. You might ask us this question during the next academic period

శ్రీమతి వై సీతాకుమారి (బాన్స్వాడ) అధ్యక్షా తెలంగాణాలో 30% బాగానే ఉంది కాని ఆంధ్రలో 20% అంటే చాల తక్కువ ప్రతిసారి lady doctors కొరతను గురించి సభలో చెబుతూంటారు కాబట్టి ఆంధ్రలోకూడా 30% వరకైనా తేవడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా ?

Sri P V G Raju I said in the debate just three days ago that it is proposed to have a uniform 30% admission of women That is the proposal before us and we hope to implement it

Social Welfare Hostel at Gajapatinagaram

957—

*1389 Q —*Sri G Suryanarayana* (*Gajapathinagaram-Reserved*) Will the hon Minister for Social Welfare be pleased to state

(a) whether any report from the District Officer or from the Social Welfare Committee was received by the Government and by the Director of Social Welfare for the starting of a Social Welfare Hostel at Gajapatinagaram during the years 1958-59 and 1959-60, and

(b) if so, the action taken by the Government in the matter?

The Minister for Social Welfare (*Smt Masooma Begum*)

(a) Proposals for starting a Government Hostel at Gajapatinagaram in Visakhapatnam District were received by the Director of Social Welfare during the end of 1959,

(b) They were examined along with similar other proposals and in view of the huge expenditure involved they were deferred

Muslim Wakfs in the State

958—

*1461 Q.—*Sri N Srinivasa Rao* Will the hon Minister for Social Welfare be pleased to state

(a) whether it is a fact that a detailed memorandum has been submitted to Chief Minister about the Muslim Wakfs in the State,

(b) whether the Government are aware about the publication in the Weekly paper 'Nava Samaj' on this subject, and

(c) if so, the action taken by the Government in this regard?

Srimathi Masooma Begum

(a) & (b) Yes, Sir

(c) Orders have already been issued constituting the Andhra Pradesh Wakfs' Board The members of the Board were appointed taking into consideration the various categories of persons specified under Section 11 of the Wakf Act

శ్రీ ఎన్ శ్రీనివాసరావు ఏయే ప్రాంతాలనుండి ఎంత మంది appoint చేశారో పేర్లు చెబుతారా ?

శ్రీమతి మాసుమాబేగమ్ Total గా తీసుకుంటారు

Sri N Srinivasaran How many members are taken from Telangana area?

Smt Masooma Begum Districts are not represented in this, various categories have to be represented Four are from Andhra and the rest from Telangana

శ్రీ యన్ శ్రీనివాసరావు మొత్తం మీరువేసిన సభ్యు లున్నారా ? కొందరు resign చేసినట్లు తెలుస్తున్నది అయితే suitable persons ని త్వరగా nominate చేస్తారా ?

Smt. Masooma Begum The Wakf properties are more in Telangana and that is why according to the proportion of the wakfs representation has been given.

Mr. Speaker But some have resigned Is it true?

Smt. Masooma Begum Nobody has resigned

Ammonia Sulphate to the Mixture Firms

959—

*742 Q.—*Sri V Visweswara Rao* Will the hon. Minister for Agriculture and Labour be pleased to state

(a) whether the Government, allotted Ammonia-Sulphate to the mixture firms in Andhra Pradesh in the years 1958-59 and 1959-60 ,

(b) if so, the quantity in tons allotted to each firm during the said period , and

(c) whether the firms supplied any figures about their mixtures sold to the ryots ?

The Minister for Agriculture and Labour (*Sri N Ramachandra Reddy*)

(a) Yes, Sir

(b) A Statement is placed on the Table of the House

(c) Yes, Sir

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

	Name of the Firm	Quantity of Ammonium Sulphate supplied (in tons)	
		1958 59	1659-60
	1	2	3
	Andhra Area		
